

# సూర్య 17వ వసంతంలోకి

# ఆదిలాబాద్-మంచిర్యాల




# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం జనవరి 29, 2024 6 పేజీలు


## ఇసుక క్వారీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పివో తారక్ నాథ్ రెడ్డి



**చెన్నూర్,జనవరి28,సూర్య మేజర్ న్యూస్ :**

ఇసుక రవాణాలో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు టిఎస్ఎంపిడిసి అధికారులు ఆదివారం మంచిర్యాల జిల్లాలోని ఇసుక క్వారీల నుండి రవాణా చేస్తున్న లారీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్వారీల వద్ద లోడ్ చేసుకొని వెళ్తున్న వాహనాలు తనిఖీ చేసి వే బిల్లులను, వాహనాల పత్రాలను, లోడ్ వివరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి తారక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల ఇసుక క్వారీల నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండ అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రవాణా చేస్తున్న వాహనాలను తనిఖీ చేసి లారీల్లోని వే బిల్లులను, వాహనాల పత్రాలను,వాటి బరువును పరిశీలించడం జరుగుతుందన్నారు.ఇసుక రవాణా చేస్తున్న వాహనదారులు లారీలలో అధికంగా లోడ్ ఉంటే రూ.2 వేల జరిమాన, జీరో బిల్లుతో రవాణా చేస్తే రూ.50 వేలు జరిమాన విధించడం జరుగుతుందని, ఇసుక అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో టిఎస్ఎండిసి అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య వరకు పాదయాత్ర చేసిన యువకుడిని సన్మానించిన మాటేగాం గ్రామస్తులు.

**భైంసా,జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన జాదవ్ మాధవ్ పటేల్ ఇటీవలే కుబీర్ నుండి అయోధ్య వరకు పాదయాత్రగా వెళ్లి అయోధ్యలో బాల రామున్ని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం భైంసా మండలం మాటేగాం గ్రామస్తులు జాదవ్ మాధవ్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కుబీర్ నుండి అయోధ్య వరకు దాదాపు 1200 కిలోమీటర్లు నడిచి వెళ్లి అయోధ్యలో బాల రాముని భవ్య స్వరూపాన్ని దర్శించిన జాదవ్ మాధవ్ సంకల్పం గొప్పదని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మాటేగాం గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించే దేవాలయాలు అని అన్నారు. తరువాయి...2లో

## తిమ్మాపూర్‌లో 150 యాభై ఏళ్ల గల మహా వేప వృక్షంలో పోచమ్మ తల్లి బోనాల జాతర





**రామకృష్ణాపూర్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు న్యూ తిమ్మాపూర్ లో 150 యాభై ఏళ్ల గల మహా వేప వృక్షంలో పోచమ్మ తల్లి కొలువై ఉండగా తిమ్మాపూర్ గ్రామంలోని ప్రజల తాత ముత్తతల నుంచి మొక్కులు చెల్లించు కుంటూ ఆనవాయితీగా వస్తున్నారు. వారి నమ్మకం కోరుకున్న కోరికలన్ని తీర్చగల పోచమ్మ తల్లికి గత సంవత్సరం ఇదే రోజుకు ఆలయాన్ని నిర్మించడం జరిగింది.

ఆదివారం రోజున ఆలయా కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ బోనాల జాతరను అంగరంగా వైభావంగా కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయా కమిటీ సభ్యులు. భక్తులు కోరుకున్న మొక్కులతో పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలతో మొక్కులు చెల్లించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే ఆశాడా మాసంలో మొదలయ్యే బోనాలను న్యూ తిమ్మాపూర్ పోచమ్మ తల్లి ఆలయంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యశాల

**కాగజ్ నగర్, జనవరి28,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్ ఆడిటోరియంలో బిజేపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన గావ్ చలో అభియాన్ కార్యశాల వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యుడు ఎండాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యచరణ రూపొందించాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కోమురం భీం జిల్లాలోని బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు తాలూకా కన్వీనర్లు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గావ్ చలో అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.



# పల్లెలకు ప్రత్యేక ఆఫీసర్లు వచ్చేనా !


**- ఈ నెల 31తో ముగియనున్న సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్ల పదవీకాలం**

**- మండల, గ్రామ స్థాయిలో వివిధ శాఖల అధికారులకి బాధ్యతలు అప్పగించే అవకాశం**

**- పాలన కష్టం ఔతుంది అంటున్న ప్రస్తుత సర్పంచ్ లు**

**ఖానాపూర్,జనవరి28,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్,కడెం,పెంబి,దస్తురాబాద్‌మండలాలలోని గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏదాది జనవరి 31తో గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల పదవీకాలం ముగియడంతో, ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. ప్రస్తుత సర్పంచులకే ఇన్చార్జిలుగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నప్పటికీ, పంచాయతీల పాలకమండలలో బిఆర్ఎస్ పార్టీకే ఆధిపత్యం ఉండడంతో అందుకు కాంగ్రెస్ సర్కార్ విముఖంగా ఉండడంతో స్పెషల్ ఆఫీసర్ల నియామక ఆలోచన తీసుకొని వుండవచ్చు.




**ఏ నిర్ణయము తీసుకోని సర్కారు**

రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి .ఈ ఏదాది ఫిబ్రవరి రెండవ తేదీలోగా పంచాయతీ ఎన్నికలు పూర్తయి, కొత్త పాలకమండలు ఏర్పాటై ఉండాల్సింది. అక్టోబర్ నుండి డిసెంబర్ తొలి వారం వరకు అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ కొనసాగడం, ఏప్రిల్ మే నెలలో లోక్ సభ ఎన్నికలు ఉండడంతో, పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముందుకు పడలేదు. ఎన్నికల తేదీలపై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా దీనిపై ఇలాంటి నిర్ణయం తీసుకోలేదు.




**రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనలు పంపిన**

రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల ఐదేళ్ల పదవి కాలం ముగిసేలోపే , తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవి కాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు పూర్తి చేయాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో జనవరి లేదా ఫిబ్రవరిలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి. కానీ దీనిపై గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు, త్వరలో లోక్ సభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కనీసం ఆరునెల వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు ,దీంతో అప్పటివరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కొనసాగించేందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్టు తెలిస్తుంది.

**ప్రస్తుత సర్పంచ్ లనే ఇంచార్జులుగా కొనసాగించాలి**

**- శ్రీనివాస్,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు,బాధనకుర్తి, ఖానాపూర్**

ప్రస్తుతం ఉన్న సర్పంచ్ లని గ్రామ పంచాయతీ ఇన్చార్జిగా కొనసాగించాలి. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి వినతి పత్రాలను సమర్పించాం. గ్రామాల అభివృద్ధిపై మాకు పూర్తి అవగాహన ఉన్నందున, ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో, పాలనలో జాప్యం జరగదు. స్పెషల్ ఆఫీసర్లకు గ్రామాల్లోని పరిస్థితులపై అవగాహన ఏర్పడేందుకు కొంత సమయం పడుతుంది. మరియు అధికారులు స్థానికంగా ఉండరు. ఆఫీస్ టైం ను బట్టి వచ్చి వెళుతుంటారు. మేము గ్రామాల్లోనే అందుబాటులో ఉంటాం. ఆరు నెలల పాటు ప్రస్తుత సర్పంచ్ లను ఇంచార్జిలుగా పొడిగించాలి.

**స్పెషల్ ఆఫీసర్లతో పాలనతో ఇబ్బదులు**

**- విజయ్ , సర్పంచ్ సత్తనపల్లి**

ఇప్పుదున్న పరిస్థితుల్లో ప్రస్తుత సర్పంచులకే గ్రామ పంచాయతీ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుంది. గతంలో పనిచేసిన అనుభవం, విధుల నిర్వహణకు పనికొస్తుంది. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి దోహదపడతాయి . వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు, కాబట్టి ప్రస్తుత సర్పంచు లని మరో ఆరు నెలలపాటు కొనసాగిస్తే గ్రామాల్లో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

**పరిపాలన సజావుగా సాగే అవకాశం వుంది.**

**- గోళ్ల వేణుగోపాల్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, కొండుకూర్, కడెం.**

ప్రస్తుత సర్పంచులే ఇంచార్జిలుగా ఉండడం వలన పరిపాలన ఇబ్బందులు లేకుండా సజావుగా సాగే అవకాశాలు ఉంటాయి. అదే స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వారికి గ్రామం పై పట్టు రావడానికి , ఆయా సమస్యలు అంశాలపై అవగాహన ఏర్పడడానికి సమయం పడుతుంది. పాలనకు ఇబ్బంది అవుతుంది.

## అటవీ శాఖ, ఆధ్వర్యంలో పసుపు బొట్టు కార్యక్రమం

**- ఆర్య వైశ్య వాసవి వారి సౌజన్యంతో**

**బజార్ హత్నూర్,జనవరి28,సూర్య మేజర్ న్యూస్**


ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ రేంజ్ (అటవీ శాఖ) పరిధిలోని బజార్ హత్నూర్ సెక్షన్లో అటవీ శాఖ,ఆర్య వైశ్య వాసవి మహిళా మండలి ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం బజార్ హత్నూర్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామం, దెద్రా గ్రామంలో పసుపు బొట్టు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంక్రాతి సంబరాల లో భాగంగా ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి ఆదిలాబాద్ వారి సౌజన్యంతో సంక్రాంతి పండుగ సంబరాలు చేశారు.ఈ సందర్భంగా సంక్రాంతి పసుపు బొట్టు కార్యక్రమ నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యంను వాసవి మహిళా మండలి సభ్యులు గిరిజన మహిళలకు తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం జంగుబాయి దీవెనలు అందరికి ఉండాలని కోరారు. జంగుబాయి దేవి దీవెనల తోనే ఈ గ్రామంకు వచ్చామన్న ఆనందం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బొట్టు పెట్టి పిల్లలకి,బడి బ్యాగులు, పుస్తకాలు ,పెన్నులు,అలాగే పెద్దలకు వాహినాలు పంచారు. ఈ మేరకు మహిళలను గ్రామస్తులు శాలువాలు కప్పి సన్మానాలు చేశారు. బజార్హత్నూర్ మండలానికి సంబంధించిన అటవీశాఖ కుటుంబాలతో సహా ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి ఆదిలాబాద్ కు సంబంధించిన అధ్యక్షురాలు ప్రియాంక మహాజన్ తో పాటు కార్యవర్గ సభ్యులు,గిరిజనులకు వాసవి మాత తరపున అభినందనలు తెలిపారు.మహిళలతో సంక్రాంతి సందర్భంగా గౌరీ దేవి వద్ద నోముకున్న నోములను వాయినాలుగా మారుమూల గిరిజన గోండు జాతి దేద్రా గ్రామంలో ఉన్న గ్రామంలోని 70 కుటుంబాలకు వారి ఇళ్లల్లో ఉన్న మహిళలకు సంక్రాంతి నోములను సంక్రాంతి పసుపు బొట్టు పెట్టి నోములను, వాయినాలని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ డిప్యూటీ రేంజ్ బజార్ హత్నూర్ సెక్షన్ అధికారి ప్రవీణ్ మహాజన్,వాసవి ఫౌండర్ ఉపలంచి వార్ సరిత,గౌరవ అధ్యక్షురాలు రాగిణి ఉపలంచి వార్,వాసవి మహిళ మండలి అధ్యక్షులు ప్రియాంక మహాజన్, జెనరల్ సెక్రటరీ సుస్మిత పడిగెలవార్, కోశాధికారి అశ్విని గాదేవర్, గ్రామ పటేల్ లింగు, సర్పంచ్ భీంరావ్,అటవీశాఖ బీట్ అధికారులు ప్రీతం,తిరుపతి, ఈశ్వర్, వెంకటేష్ లు బేస్ క్యాంపు సిబ్బంది విశ్వనాథ్,బాబూలాల్,జి.పాండురంగ్,కే.రాజు, దత్తు,శంబాజీలు, వి ఎచ్ పి జనరల్ సెక్రటరీ ఉపలాంచి వార్ కృష్ణ, ఆదిలాబాద్ యువకులు శషాంక్, సాయి తేజ, సీమా జైన్, అజయ్ బోగావత్, నీరవ్ పటేల్, హెతల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతిని కాపాడుతునే ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**ఇంద్రవెల్లి 28సూర్య మేజర్ న్యూస్ :**

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతునే ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పుర్కా బాపూ రావ్ సూచించారు.ఆదివారం ఇంద్రవెల్లి మండలం వాడగంవ్ గ్రామ పంచాయతీ పరిధిలోని జెండగుడా గ్రామంలో ఏర్పాటు చేసిన జంగూ లింగు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తే ఏ వయస్సు వారికైనా ఉత్తమ జీవితాన్ని ప్రాప్తింపజేస్తుందని పేర్కొన్నారు. జంగుబాయి దీక్ష స్వీకరిస్తే కోరిన కోర్కెలు తీరిస్తుందని అన్నారు. ఆచారాలు పాటించడం ద్వారా ఉత్తమ సమాజ గతిని మార్చడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆదివాసీ గోండి ధర్మ ఆరాధ్య దైవం జంగుబాయిను ప్రత్యేక పూజలు చేసి ప్రార్థనలు తదనంతరం సమాపక్తి బోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జంగు లింగు ఘన్ సంస్థాన్ అధ్యక్షులు ఆత్రం రఘురాం,తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొడప నగేష్ కినక సంభు మహరాజ్ అడ శంభు పెందూర్ అర్జున్ , ఆత్రం మహపత్ రావ్, జంగు లింగు దీక్ష దారులు తదితరులు పాల్గొన్నారు.







## ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పాటిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**భైంసా,జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం కర్బాల గ్రామం నుండి ముదోల్ నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యములో మాజీ సర్పంచ్ మాధవ్ శివరాం పాటిల్ బురే,మారుతి పాటిల్, విశ్వనాథ్,నాగ్‌నాథ్,శివ,శివ ముడకర్,దయాకర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ వారికి పార్టీ కండువాను కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.



## దుర్గం ట్రస్ట్ సేవల పట్ల అభినందనల వెల్లువ

**ఆదిలాబాద్,,జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

సమాజ హితమే లక్ష్యంగా, నిరుపేదలకు ఆసరాగా దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవ కార్యక్రమాల పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగానే ఆదివారం స్థానిక ట్రస్ట్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బత్తుల మీరాబాయి దుర్గం శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రస్ట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ మాట్లాడుతూ... తన తల్లి దుర్గం చిన్నూబాయి జ్ఞాపకార్థం ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని



అన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేలా భవిష్యత్తులోనూ తమవంతు కృషి చేస్తామని భరోసా కల్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ మహిళ విభాగం అధ్యక్షురాలు బత్తుల మీరాబాయి మాట్లాడుతూ... నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్న దుర్గం ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకు వచ్చి అభాగ్యులకు తోడుగా నిలిచేలా సేవలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గైక్వాడ్ దమ్మానంద్, బాబారావు రౌత్, ఆశా సోనాలే, సులోచన కిల్లారే, సీమ కిల్లారే, ప్రభ జబడే, సుమన్ గెడం, జ్ఞానేశ్వర్ గవాన్డే, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యనిధి అన్ లైన్ పద్ధతి అమలుకు కృషి

**శ్రీరాంపూర్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్:**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్)భవిష్యనిధి అన్ లైన్ పద్ధతిని త్వరలోనే అమలు చేయుటకు కృషి చేస్తామని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి ఆదివారం ఏర్పాటు చేసిన శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి అన్ లైన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని భారతీయ మజ్దూర్ సంఘ్ చేసిన డిమాండ్ మేరకు నిరంతర పోరాట ఫలితంగా అవినీతికి తావు లేకుండా నిధుల మళ్లింపుకు అవకాశం లేకుండా ప్రతీ కార్మికుడు కుటుంబ సభ్యులకు మొబైల్ ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో తెలిసికొనుటకు అవకాశం కల్పిస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) కృషిని గమనించాలని కోరారు, భవిష్యనిధి ఇతర సంస్థలలో పెట్టుబడుల రూపంలో పెట్టాలని ఆలోచన విధానం భద్రత లేకుండా అవినీతి కుంభకోణాలకు పాల్పడిన దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నుండి రావలసిన సొమ్మును తిరిగి సీఎంపిఎఫ్ ట్రస్టీ జమ చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీధర్ రెడ్డి, ధోనికల రమేష్, ప్రభాకర్, రాజేందర్, పురుసొత్తం తదితరులు పాల్గొన్నారు.




## నేను వెళ్తున్న మీరు వస్తారా...

### - ఎన్నికల సైరన్ మోగకముందే బిఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పను కొంతమంది నాయకులు

**తలమడుగు,జనవరి28,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో అంతర్గత రాజకీయ యుద్ధాలు పార్లమెంట్ ఎన్నికలకు ముందే పార్టీలు మారే యోచనలో కొందరు నేతలు ఉన్నట్లు జోరుగా ప్రచారం కొనసాగుతున్నది. దీనితో ఇతర పార్టీల నుంచి వచ్చే నేతల వల్ల మాకు ప్రాధాన్యత తగ్గుతుందని కాంగ్రెస్‌లో ఉన్న కొంతమంది నాయకుల యోచనలో పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న వేళ తలమడుగు మండలంలో కొందరు మండల నేతలు బీఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ వైపు అడుగులు వెయ్యనున్నారని జోరుగా వినిపిస్తుంది. బీఆర్ఎస్‌కు చెందిన బడా నేతలు ప్రభుత్వంలో ఉండగా వారి వారి గ్రామాలలో మండలంలో పనులు చేసి లక్షల్లో ఖర్చు పెట్టుకుని ఇప్పుడు ఆ బిళ్ళుల కోసం ఎదురుచూస్తున్న వేళ, ఆ బిల్లు వస్తాయో రావో అనే భయంతోనే పార్టీని వీడి, మండలంలో వాళ్ళకంటూ ఓ గుర్తింపు ఉండాలన్న, వాళ్ల వెనకాల ఉన్న కార్యకర్తల ఎదుగుదల కోసం వల్ల గ్రామాల అభివృద్ధి పర్చాలన్న అధికార పార్టీ హస్తంతో నేస్తం చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ప్రచారాలు జరుగుతున్నాయి. ఎన్నికల అయిన కొన్ని రోజులకే బి ఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి రావడానికి కొంతమంది సిద్ధంగా ఉన్న జిల్లా నియోజకవర్గ నాయకులు జోక్యం చేసుకొని వాళ్ళు వెళ్లకుండా ఆపారు, కానీ పార్లమెంట్ ఎన్నికలుఅయ్యాక వెళ్లే యోచన కనపడిన ఇప్పుడు చూస్తుంటే పార్లమెంట్ ఎలక్షన్‌కు ముందుగానే హస్తం తీర్థం పుచ్చుకోవడానికి చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించినట్లు ,ఓ మంచి రోజు చూసి తలమడుగు మండల కేంద్రంలోనే భారీ బహిరంగ సభ నిర్వహించి అందులో కొంతమంది వారి పార్టీని వీడి హస్తం కండువా కప్పుకోవడానికి చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీ నాయకులే కాకుండా తెలంగాణ ఉద్యమకారులు ఇప్పటివరకు ఏ పార్టీలో లేని కొంతమంది మండలంలోని సమాజిక సేవలు అందిస్తున్న మంచి గుర్తింపు ఉన్న వ్యక్తులు సైతం త్వరలో కాంగ్రెస్లోకి వస్తున్నట్లు సమాచారం. మండలంలోని దాదాపు 10 గ్రాముల సర్పంచులు రాజకీయ పార్టీల నాయకులు సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులు సామరస్యంగా ఓ నేతతో చర్చలు జరిపి ఈ జనవరి నెలలోనే చేరికల కార్యక్రమం పెడతారని వినిపించిన ఈనెల దాటిపోతుంది. ఫిబ్రవరిలో చేరికలు ఉంటాయో లేదా ఆయా పార్టీల నాయకులు అందులోనే ఉంటారో ఉండరో సామాజిక సేవ చేసే కార్యకర్తలు పార్టీలోకి వస్తారో రారో ఇంకొంతకాలం చూడాల్సి ఉంది. ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకుల వల్ల మా ప్రాధాన్య తగ్గుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల కంగారు పడుతున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులు తీసుకోవద్దని హస్తంలో ఉన్న కొంతమంది నాయకులు సైతం అంతర్గతంగా సమావేశాలు పెట్టుకున్నట్లు వినిపిస్తోంది. ఏదేమైనా మండలంలో పార్లమెంట్ ఎన్నికలకు ముందే రాజకీయ యుద్ధాలు జరగడానికి అన్ని సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.







## ఇటీవల మృతి చెందిన గురువులకు నివాళులు

**శ్రీరాంపూర్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంచిర్యాల ట్రస్మా మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సొల్లేటి రాజారెడ్డి( లయన్ రాజా రెడ్డి), విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ రఘవరావు, అదర్శ స్కూల్ డైరెక్టర్ గాజుల రాజయ్య మరణాలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తీరని లోటని ఆదివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ట్రస్మా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజారెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో సుమారు 30 సంవత్సరాలకు పైగా ప్రైవేటు పాఠశాలల సమస్యలపై పోరాడారని, ఎంతటి సమస్యలైనా, ఏ అధికారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించేవారు అని, పాఠశాలల యాజమాన్యాలకు ఎనలేని సేవలు అందించారని , ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ రఘవరావు, అదర్శ స్కూల్ డైరెక్టర్ గాజుల రాజయ్య ప్రైవేట్ స్కూల్ సంస్థలకు చేసిన సేవలను గుర్తు చేసుకొని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు మంచిర్యాల జిల్లా ట్రస్మా తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు దేవన్న, ఉపేందర్, మైదం రామకృష్ణ, ఊట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి,జనవరి28,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పప్పు ధాన్యాలకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మా బొజ్జు పటేల్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సహకార సోసైటీ అదిపత్యంలో (బీట్ వైజ్ ) కందులు కొనుగోలు కేంద్రన్ని రిబ్బిన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లేకుండా దళారుల్ల చేతిలో దగా పడుతున్నారని ఉద్దేశంతో కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ సిఎ చైర్మన్ మారుతి డొంగ్రే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రావ్ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మీర్జా యాకూబ్ బెగ్ సర్పంచ్ కొరెంగ గాంధారి సుకంట్ రావ్, వైస్ చైర్మన్ కుమ్రం కేశవ్ రావ్ సిఇవో రాజేశ్వర్,సిబ్బంది దర్మసింగ్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన అఫ్జలోద్దిన్



**బెల్లంపల్లి టౌన్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి రూరల్ సీఐగా సయ్యద్ అఫ్జలోద్దిన్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం సీఐ కార్యాలయం చాంబర్లు బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ సీఐ బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేసిన సీఐ రాజకుమార్ గౌడ్ రామగుండం టాస్క్ ఫోర్స్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గోదావరిఖని టూ టౌన్ సీఐగా పనిచేసిన అఫ్జలుద్దీన్ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో హంపి పీఠాధిపతి ప్రవచనాలు



**నిర్మల్ జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామికి ఆదివారం పట్టణంలోని దత్తాత్రేయనగర్ కాలనీకి చెందిన శివ– స్వప్న దంపతులు తన నివాసంలో స్వామీజీకి పాదపూజ చేశారు. నిర్మల్ కి వచ్చిన హంపి పీఠాధిపతి తన ఇంటికి రావడం మహాభాగ్యం అని దంపతులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని దేశ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని పలు ఆధ్యాత్మిక ప్రవచనాలను స్వామీజీ బోధించారు.

## సమిష్టి కృషి వలనే తెలంగాణ ఏర్పడింది'

**నిర్మల్ జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాల సమిష్టి కృషివల్లే ఏర్పడిందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు సామకిరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్లోని తెలంగాణ ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తిస్తూ ఇంటి స్థలం, పెన్షన్, ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.



## బోథ్‌లో రాష్ట్ర ఉపాధ్యయసంఘం నూతన భవన ప్రారంభం



**బోథ్ జనవరి 28,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర టీచర్ యూనియన్ భవనాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘంఅనేది ఒక ట్రైడ్ మార్క్‌గా ఏర్పడిందని, ఉపాధ్యాయులు అంత ఒక సమూహంల,ఏర్పాటు చేసుకొని అటూ విద్యార్థులకు, ఇటు సమాజ సేవలలో ముందున్న,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం,సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్ జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్మల్ పట్టణ కిరాణా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆమెడ శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా పోలిశెట్టి సురేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా పూర్వీందర్, ఉపాధ్యక్షులుగా నాగనాథ్,తోట చంద్రశేఖర్, జాప శ్రీనివాస్, రాజు, శ్రీరామ్, రాజ్ పురోహిత్, సంయుక్త కార్యదర్శి నారాయణ, వెంకటరావు కృష్ణ, శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు ఏ గ్రేడ్ పరీక్షలు

**నిర్మల్ జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లోని ఎన్‌సిసి విద్యార్థులకు ఆదివారం ఏ సర్టిఫికెట్ పరీక్షలు జరిగాయి. ఉదయం రాత పరీక్ష, మధ్యాహ్నం ప్రాక్టికల్ పరీక్షను ఎన్‌సిసి అధికారులు నిర్వహించారు. ఏ సర్టిఫికెట్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ, పాలిటెక్నిక్, రెసిడెన్షియల్, పోలీస్, ఆర్మీ, ఇతర పోటీ పరీక్షలకు ఎన్‌సిసి అధికారి ఎంతగానో ఉపయోగపడుతుందని సాయన్న తెలిపారు.



## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



**మందమర్రి టౌన్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు విద్యతో బాటు క్రీడల్లో కూడా రాణించాలని మందమర్రి పట్టణ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో శనివారం జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో 15 శ్రీ చైతన్య విద్యాసంస్థల బ్రాంచ్ లకు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇట్టి పోటీల్లో మందమర్రి పట్టణ పాఠశాల చెందిన విద్యార్థులు విక్రమ్ ఆదిత్య, గౌరవ్ లు క్యారమ్ సీనియర్స్ డబుల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారన్నారని, చదరంగం బాలికల సీనియర్ విభాగంలో శ్రీనిధి మొదటి బహుమతిని కైవసం చేసుకుందని, అదేవిధంగా 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలికల విభాగంలో సాయి శ్రీజ, సమీక్ష, వైష్ణవి, శ్రీహర్ష ప్రథమ బహుమతి సాధించగా, 4 100 మీటర్ల రిలే పరుగు పందెంలో బాలుర విభాగంలో రాహుల్ ప్రణవ్, పవన్, చుంచు రీతీష్ లు బహుమతి సాధించగా, 100 మీటర్ల పరుగు పందెంలో రాహుల్ ప్రణవ్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడని తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల విద్య సంస్థల డైరెక్టర్, చైర్మన్ లు మల్లంపాటి శ్రీ విద్య, శ్రీధర్ లు, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పట్టణ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, పిఇటీ లు రమేష్, ఏఓ ఇర్ఫాన్ లు అభినందించారు.

## కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ నూతన కమిటీ ఎన్నిక -డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి




**మందమర్రి టౌన్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటియుసి డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రవి ఎన్నికయ్యారని ఏఐటియుసి యూనియన్ బెల్లంపల్లి రీజియన్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు భోగే ఉపేందర్ అధ్యక్షతన యూనియన్ సమావేశంలో డివిజన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా భీమానాథని సుదర్శన్, అధ్యక్షుడిగా ఈర్ల రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బబ్బెర కుమార్, ఉపాధ్యక్షులుగా అంకుష్, పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శిగా నీరటి శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ఏ తిరుపతి, భేతి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బబ్బెర నర్సింగ్, బబ్బెర రవి, కోశాధికారిగా గుర్రపు రాజేషం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల దాస్, రీజియన్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఖాజా హఫీజ్ ఖాన్ కు గ్లోబల్ పీస్ అవార్డ్

**ఖానాపూర్ టౌన్ జనవరి 28 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన డాక్టర్ ఖాజా హఫీజ్ ఖాన్ కు గ్లోబల్ పీస్ అవార్డ్ లభించింది. సూర్యచంద్ర కల్చరల్ సొసైటీ హైదరాబాద్ వారు ఈ అవార్డును ప్రధానం చేశారు. ముఖ్య అతిథులు బూర్గుల మధుసూదన్ ప్రముఖ న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఖానాపూర్ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డు లభించింది. అవార్డు పొందిన ఖాజా హఫీజ్ ఖాన్ ను పలువురు అభినందించినారు.



## ప్రశాంతంగా ముగిసిన సిఎంఓఏఐ ఎన్నికలు



**మందమర్రి టౌన్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి అధికారుల సంఘం (సిఎంఓఏఐ) ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మందమర్రి ఏరియా ఇల్లందు క్లబ్ లోని యోగా హాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ పోలింగ్ కేంద్రంలో 179 మంది గాను 150 మంది ఏరియాలోని అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి స్థాయిలో కమిటీ ఎన్నికకు, అదే విధంగా ఏరియా స్థాయిలో కమిటీ ఎన్నికకు అధికారులు రెండు ఓట్ల విధానంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏరియా ఎన్నికల అధికారి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి స్థాయిలో అధ్యక్ష పదవికి ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉండగా, ఉపాధ్యక్షులు(2) పదవికి పది మంది, ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు, జాయింట్ కార్యదర్శులు(2) పదవికి గాను 14 మంది, కోశాధికారి పదవికి ఇద్దరు, జాయింట్ కోశాధికారి పదవికి ముగ్గురు పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఏరియా స్థాయిలో ఏరియా అధ్యక్ష పదవికి ఇద్దరు, రెండు ఉపాధ్యక్షుల పదవికి గాను ముగ్గురు బరిలో నిలిచారు, రెండు ఏరియా జాయింట్ కార్యదర్శుల పదవికి ఏడుగురు, జాయింట్ కోశాధికారి పదవికి ఇద్దరు బరిలో ఉన్నారు. కాగా ఏరియా కార్యదర్శిగా ఏరియా స్టోర్స్ ఎస్ఇ పామర్ల పైడిశ్వర్, కార్యదర్శిగా కోశాధికారిగా ఎఫ్ అండ్ ఏ డివై ఫైనాన్స్ మేనేజర్ ఎర్ర సుధారాణి లు మాత్రమే నామినేషన్ వేయడంతో వారి ఎన్నిక లాంచనమైంది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి వరకు పలితాలు వెలువడే అవకాశం ఉంది.

## మాల మహానాడు మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్క శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో సమావేశమైన మాల మహానాడు మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ చేతుల మీదుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నక్క శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ఆశాది పురుషోత్తం. రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలితపు శంకర్.రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరేష్. జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య. జిల్లా ప్రచార కార్యదర్శి సొల్లు శ్రీనివాస్. దాసరి రామన్న. జంజు పల్లి నర్సింగ్. సంజీవ్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రజలకు అధికారులకు నాయకులకు ధన్యవాదాలు తెలిపిన సీఐ

**బెల్లంపల్లి టౌన్, జనవరి 28 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి శనివారం వన్ టౌన్ సిఐ బన్సీలాల్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ ప్రజలకు, మీడియా మిత్రులకు, ఇతర అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు అందరికి నమస్కారం.బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ గా 4 నెలలు విధులు నిర్వర్తించి సాధారణ బదిలీలలో భాగంగా శ్రీరాంపూర్ సీఐ గా బదిలీ అయ్యి నేడు బెల్లంపల్లి పోలీస్ స్టేషన్ నుండి రిలీవ్ అవుతున్న నాపై మీరు చూపిన ఆప్యాయతను నేను ఎప్పటికి గుర్తుంచుకుంటానని . ఈ 4 నెలల కాల పరిధిలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. అని ఎస్ హెచ్ ఓ బన్సీలాల్ అన్నారు.



## తునికాకు సేకరణ కల్లాల రద్దునీ వెంటనే ఆపాలి

**సిర్పూర్ కాగజ్ నగర్,జనవరి28,సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ నియోజికవర్గం లోని ఫారెస్ట్ అధికారులు టైగర్ జోన్ అనే సాకుతోనీ 7 తునికాకు కల్లాలను రద్దు చేస్తామని యోచించడం సరైంది కాదని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి పేర్కొన్నారు. ఆదివారం కాగజ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కూలీ చేసుకునే వారికీ తునికాకు సేకరణ ఒక జీవనోపాధి అని అన్నారు. వెంటనే ప్రభుత్వం దీని పైన స్పందించి గిరిజనులకి అలాగె అన్ని వర్గాల పేద ప్రజలకి తునికాకు సేకరాణ ను వృత్తి గా చేసుకున్న వారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. దీని పై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోక పోతే బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆదోళన చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు.